# ఆరాధన



ఆ అమ్మాయి చాలా అందంగా ఉండకపోవచ్చు. అలా అని చాలా 'అగ్లీ'గానూ ఉండకపోవచ్చు. కోతికీ మనిషికీ మధ్య రూపంలో ఉండచ్చు. కోతిలోంచే మనిషి పరిణామం చెందాడని డార్విన్ ఎంత మొత్తుకున్నా, మనిషి కోతిని 'లవ్' చెయ్యలేడు! అందులో ఆడపిల్ల ఆడకోతిలా ఉంటే మగాడు అసలు 'ప్రే'మించలేడు. అసలు తోటి నవలామణులే ప్రేమించడానికి ఒప్పుకోరు. 'లవ్ ఈజ్ బ్లైండ్' అంటాడు షేక్స్పియర్. దెన్ ఇటీజ్ బెటర్ టు లీవ్ హిమ్ ఎలోన్.

ఆ అమ్మాయి చాలా అడుగు మెట్ల కుటుంబానికి చెందిన పిల్లై ఉండాలి. లేకపోతే టెలిఫోన్ ఆపరేటర్‌గా ఉద్యోగం చెయ్యదు. ఆ అమ్మాయి. అమ్మాయే అమ్మమ్మ అయిఉండదు.

ఒన్ ఎయిటీ డబుల్ తిన్నగానే 'గుడీవినింగ్ సార్'

మధురంగా, వీణలా వినిపిస్తుంది. వీణ పాతబడి పోయిన ఇన్‌స్ట్రుమెంట్ అనుకుంటే ఎలక్ట్రిక్ గిటార్ అనుకోవచ్చు.

కంఠం అంత స్వీటిష్‌గా ఉంటుం గాబట్టే, ఆమె, కోతికీ మనిషికీ మధ్య అందంలో ఉండి ఉండ[illegible] రావ్ అనుకున్నాడు.

అతనికి సృష్టి కర్త మీద పెద్ద నమ్మకం లేదు. 'ఆయన' సృష్టించిన ప్రతీ దాంట్లోనూ ఏదో ఒక లోపం చేస్తూనే ఉంటాడు. అందువల్ల, అప్రెంటిస్ దేవుడైన సృష్టి కర్త, ఆ అమ్మాయికి అందమైన కంఠ స్వరాన్నిచ్చి, ముఖాన్ని నియాండర్‌తల్ మనిషిలా తయారు చేసుంటాడని, ఒక నిర్ణయా

# స్వాగతమోయి

స్వాగతమోయి వసంతా!
స్వామీ—వసంత!
సుందర సుగభిళ సరస వసంతా!
నవనో వికస న్నిఖిల దిగంతా!
సారాసార నవనవ రసోదయ
సర్వశ్రేయో భాస్వంతా!
రాగ మధుర మోదు జీవన తేజా!
రా పోయా, ఋతు రాజా!
శరదాదులు నీ సచివులు, మంత్రులు
జనసేవా పరతంత్రులుగా!
ఎండలు మాడ్చి, వరదలు ముంచి,
గుండెలు పగిలిన కువల యేందిర
అశ్రుజలధిలో స్నానమాడి, నీ
అడుగుల మడుగై పరచినదోయి!
నీ ఉప్పుడే కంతు జయంతులు,
పీతోడినె సౌభాగ్యము లెల్ల
అణుఅణువున నిను నించుకొని
అమృతాత్మను నిర్మించుకొన!

**- డా. బోయి భీమన్న**

...వికి నిశ్చయానికీ వచ్చేశాడు.

ఆ అమ్మాయి ఎప్పుడూ నైట్ డ్యూటీలోనే ఉంటుంది. సుందర్రావెప్పుడూ నైట్‌లోనే ట్రంక్ కాల్స్ బుక్ చేస్తూ ఉంటాడు. బుక్ చేసినప్పుడల్లా ఆకంఠమే వినిపించేది. సుందర్రావు కంఠం ఆ అమ్మాయికీ, ఆఅమ్మాయి కంఠస్వరం సుందర్రావుకీ 'పరిచయ' మైపోయాక వో రోజున సుందర్రావే.

''హలో... మేడమ్!' అనేశాడు.

'హలో... సార్' అనేసింది ఆ అమ్మాయి.

సుందర్రావు ఆవాళ కాస్త హుషారుగా ఉన్నాడు. 'హలో... మేడమ్' అని మరోసారి అని, 'మీ పేరేమిటండీ?' అనేశాడు.

ఆ అమ్మాయి పావు క్షణం ఆగి' సారీసార్. పేర్లు చెప్పకూడదు సార్' అంది. ఆమాటంటూ నవ్వింది కూడా!

సుందర్రావు కాస్త ముందుకి జరిగాడు. ఆ అమ్మాయి వైపుకి కాదు., తను పట్టుకున్న రిసీవర్ వేపు.

'అఫ్‌కోర్స్! మన సంప్రదాయం ప్రకారం పేర్లు జీవితంలో ఒకేసారి చెప్పుకుంటారనుకోండి' అన్నాడు. ఆ అమ్మాయి అవతలి నించి ఫోన్లో నవ్వేసింది. నవ్వి 'ఎప్పుడు చెప్పుకుంటారు సార్ అంది పెంకిగా, పెంకితనం కాదన్నట్టుగా!

'పెళ్ళిలో' అన్నాడు సుందర్రావ్.

ఆమె అరక్షణం మళ్ళీ ఆగి మళ్ళీ నవ్వేసింది. ఆ నవ్వు సుందర్రావు గుండెల్లో గుచ్చేసింది ఫోన్ ద్వారానే 'మీరు చాలా బాగా నవ్వుతారండీ!' అన్నాడు ఊపిరి బిగబట్టి.

''మీకు ఫోన్లో కనిపిస్తున్నావా?'

''ఆ''

''సారీ! నేను కోతిలా ఉంటాను! ''

''నేన్నమ్మను'' అన్నాడు సుందర్రావు, నమ్మతానన్నట్టు మనసులో అనుకుంటూ ' మీ పేరు చెప్పారు కాదు! ఆమె క్షణం మాట్లాడలేదు. సుందర్రావు ధైర్యం చేసి మరి కాస్త ముందుకు జరిగాడు.

''నా పేరు సుందర్రావు అంటారండి' అన్నాడు.

ఆమె అవతల వేపునించి మళ్ళీ నవ్వింది 'ఎవరంటారండి?'' అంది కొంటెగా,

''అంతా! మీరూ అలానే అనచ్చు''

''నే నెందుకనాలి? '' అందామె.

''ఊరికే.''

''ఏ ఊరికి? '' అందామె, మళ్ళీ నవ్వుతూ.

సుందర్రావు చిన్న దెబ్బతిని ఇక జరక్కూడదనుకున్నాడు. అయినా మనసు మౌతుపీస్‌లోకి జరిగిపోతూంది. ''చూడండి మేడమ్, నాపేరు చెప్పాను. మీరు విన్నారు. మీపేరు చెప్పండి. నేను వింటాను''

ఆమె రెండు క్షణా లాగింది ''సారీ సార్, చెప్పకూడదు'' అంది.

''అయితే నేనే ఒక పేరు పెట్టనా?''

''పేరు పెడతారా?'' మళ్ళీ నవ్వేసింది.''

బారసాల ఎప్పుడో నాకు జరిగిపోయింది.

''అయినా మీపేరు చెప్పకపోతే ఏం చేసేది?... సరే. వినండి. మీపేరు ఈ క్షణం నించి అనామిక. ఆపేరు మీద నా కొక్కడికే కాపీరైట్. ఎక్కడా అనకండి. సినిమా వాళ్ళు వింటే ఆ పేరుని ఏ 'జానపద' చిత్రానికో పెట్టేసుకుంటారు''.

''జానపద చిత్రమా?'' ఆమె ఫోన్లో ఆశ్చర్యపోయింది.

ఆఁ. ఇప్పుడు మన వాళ్ళు తీస్తున్న చిత్రాలు జానపద సాంఘిక కథల కాక్‌టెయిల్ చిత్రాలే గదా?

ఆమె మళ్ళీ వాణిశ్రీలా గలగలా నవ్వేసింది. మీకు సినిమాలంటే పడనా సార్?'' అంది.

ఎందుకు పడదు? నేను బతుకు తున్నది సినిమాల మీదేగా?''

అంటే?'' అంది ఉత్సాహంగ ఆగ్రంకావ.

నేను నా ఖర్మకాలి. సినిమాలు డైరెక్ట్ చేస్తుంటాను''

న్యాట్?'' అని ఆమె తెలుగులో ఫోన్లోనే ఆశ్చర్యపోయింది. మీ... సార్ మీపే... పే రేమిటన్నారు''

''సుందర్రావ్''

సుందరపల్లి సు... సుంద... రావుగారు... మీ... రేనా''

''ఆఁ''

నమస్కారం సార్''

సుందర్రావ్ నవ్వాడు. మొదట్లో అతను తెలుగు హీరోలా నవ్వాలనుకున్నాడు. కని ఆమె మిస్ అండర్ స్టాండ్ చేసుకుంటుందేమోనని ధర్మేంద్రలా నవ్వాలనుకుని, ఎల్విస్ ప్రీస్లీలా నవ్వేశాడు.

ఆమె మిస్ అండర్‌స్టాండ్ చేసుకోలేదు. సార్ మీ చిత్రాలంటే నేను చెవికోసుకుంటానండి'' అనేసింది, చాలా ఆనందంగా సినిమా వాళ్ళ పేరు వినగానే దేవుడు ప్రత్యక్షమైనంత పరవశ్యంతో

అంటే మీకెప్పుడు చెవులు లేవంటారా''

అని నవ్వాడు సుందర్రావ్.

ఆమె ఈసారి వాణిశ్రీలాగా నవ్వలేదు. హేమమాలినిలా నవ్వింది. ఆమె హేమమాలినిలా నవ్విందని సుందర్రావు అనుకోలేదు. సినిమా వాళ్ళ నవ్వు చూసి చూసి ఇమ్యూన్'' అయిపోయిన సినీ డైరక్టర్ గాబట్టి, అసలు సిసలైన తెలుగాడపడుచులా ఆమెని ఊహించు కున్నాడేమో తెలీదు. ఆమె అలా ఫోన్లో నవ్వుతూ నవ్వుతూనే, అతనుంచి చాలా చాలా సినిమా విషయాలు లాగేసింది ఫలానా నటి ఎలా ఉంటుందనీ సంగతి నించి ఫలానా నటీనటులు ఎంత డబ్బు తీసుకుంటారన్న రహస్యం వరకూ.

అన్నిటి అతను చాలా తాఫీగా చెప్పేశాడు. చెబుతూ బాధ పడ్డాడు. తన గురించి ఏం అడగదేం అనట్టు. ఆమెకు వినిపించకుండా మనసులో నిట్టూర్పు కూడా విడిచి పెట్టాడు. ప్రజలకి స్టార్స్ తప్ప, ఈ స్టార్స్‌కి వెనక ఉండే తెరవెనుక టెక్నీషియన్స్ గురించి తెలీదు కదా అని వాపోయాడు. మనసులోనే అతనికి, అప్పుడే, సినీరచయిత శ్రీనివాసరావుగారు ఉపన్యాసం చెప్పే మాటలు గుర్తుకొచ్చాయి.

తెరమీద కనిపించె నటీనటులంటే ప్రజల కింత పిచ్చెందుకో తెలుసాండి? వాళ్ళలో తమని ప్రజలు చూసుకుని ఐడెంటిఫై చేసుకొంటారు గాబట్టి'' అనేవాడాయన. ఇంకా అనేవాడు. ప్రపంచంలో, మనిషికి, మహోన్నతమైన దేమన్నా ఉందంటే అది'' కేవలం తనే'', తను' అనే తనే' వ్యక్తికే ఆరాధ్యుడు అందుకే తెరమీద కనిపించె స్టార్స్‌లో, తమని చూసుకుని ప్రజలు ఆనంద పడిపోతారు'' అని అందుకే ఈ అమ్మాయి తను గొప్ప డైరెక్టరని తెలిసి కూడా, తన్ని వదిలేసి స్టార్స్‌ని అడుగుతూంది. సినిమా రంగంలోకి అడుగెట్టాక గని, డైరెక్టర్, రచయిత, కెమెరామాన్‌ల విలువ విళ్ళకి తెలీదు. ప్రజలకి స్టార్స్ దేవుళ్ళయితే, స్టార్స్‌కి టెక్నీషియన్లు దేవుళ్ళు!

ఇలా ఊహించుకోగానే సుందర్రావుకి ఆ టెలిఫోన్ అమ్మాయి మీద అనుమానం వచ్చేసింది. అందరు సినిమా వాళ్ళకు మల్లే, కొంపదీసి ఈవిడకి సినిమాల్లో చేరాలని లేదుకదా? ఒకవేళ ఉన్నా తను పౌరాణికలు తీయటం లేదు. రామాయణం తీసే ఉద్దేశం ఉంటే, ఈమెకు ఏ వానర కన్యగానో పాత్ర ఇవ్వచ్చు. కంఠం చాలా అందంగా' ఉందిగాబట్టి సరే ఆమె మనోగత భావాన్ని గ్రహించాలనుకున్నాడు కాని సుందర్రావు, ఆ తర్వాత రెండు రోజులూ

ఎన్. ఆర్. నంది

ట్రంక్‌కాల్స్ బుక్ చేసేముందు, ఆమెతో చాలా ఖానీ పిచ్చాపాటీ మాటాడి కూడా ఆమె నించి ఏ భావానీ లాగలేక పోయాడు. కాని ఆమె అసలు పేరుని లాగేశాడు''.

హలో సుశీలా'' అని ఒకరోజున సాహసించేశాడు: మనం ఇలా మాటాడుకోవడమేనా లేక ఎప్పుడన్నా కలుసుకోవడం ఉందా?

ఆమె నించి మూడు క్షణాలు మాటలు లేవు. మూడు క్షణాల తర్వాత మాటాడినా, ఆమె, అతని ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు. మర్నాడు పోస్ట్‌లో అతనికి, ఆమె ఫోటో వచ్చింది. ఆ ఫోటోని చూసి డైరెక్టర్ సుందర్రావు మూర్ఛపోయాడు.

సినీ డైరెక్టర్‌గా అతను చాలా మంది అమ్మాయిల్ని చూశారు. చాలా మంది కొత్తవాళ్ళని తన చిత్రాలకి సెలెక్ట్ చేశాడు. రంభ, ఊర్వశి, మేనకలు ఉన్నారో లేదో అతనికి తెలీదు. అయినా వాళ్ళను తలదన్నే అందకత్తెల్ని చూశాడు. చాలా మంది స్టార్స్ భుజాల మీద చేతులు వేసి, చాలా జాలీగా మాటాడేవాడు. అయినా ఇంద్రుళ్ళా ఇలాంటి చిన్న వ్యామూలాలు టెలిఫోన్ ఆపరేటర్ ఫోటో చూసి, మూర్ఛ పోవడం ఏమిటి?'' అని అతను క్షణం ఆగి, ఆలోచించ లేక పోయాడు. ఆమె ముఖంలో ఏదో ఆకర్షణ ఉంది. ఏదో 'మెస్మరిజం' ఉంది. ఏవో గిలిగింత లున్నాయి, ఆకళ్ళల్లో ఏవో డ్రీమ్స్ ఉన్నాయి! ఆమెను ఎలాగైనా ప్రత్యక్షంగా చూడాలనుకున్నాడు. ఆమెను కలిసి మాట్లాడాలను కున్నాడు. తనిందతకు మ:లదు దేవుణ్ణి అప్రెంటిస్ దేవుడని అనుకున్నందుకు చెంపలేసు కున్నాడు.

''రేపట్నుంచి మీతో మాట్లాడను'' అన్నాడు సీరియస్‌గా ఫోన్‌లో.

''అదేమిటి సార్?'' అందామె బాధపడుతూ ఆశ్చర్యపడుతూ, జాలిగా, లప్లీగా, ఫోన్‌లోనే,

''మనం ఇక కలుసుకునే మాటాడాలి''.

ఆమె ''అలాగే'' అంది, నాలుగు క్షణాలు ఆడకుండా. 'మా ఇంటికి రాగలరా సార'?

సుందర్రావ్ గతుక్కు మన్నాడు. ఆమె ఇంటికెళ్ళాలా? ఇంట్లో ఏం మాట్లాడ గలడు? ఏం ఎందుకు మాటాడలేదు? తనకి కావలసింది, ఆమెతో స్వయంగా మాటాడ్డమేగా? అయినప్పుడు, ఆమాటాడ్డం ఆమె ఇంటి దగ్గరైతేనేం? పార్క్‌లో అయితేనేం? ఇంట్లో అయితే బాగుండదు'' అను కున్నాడు. అనుకుని గతుక్కు మన్నాడు. ఆమాటల్లో ఏమున్నా రహస్యపు మాటలు మాటాడాలను కుంటు న్నాడా? రహస్యమే అయితే అది ఏమిటి?.

ఏమిటైనా ఉంటుంది?

వరాయిస్త్రీతో అందులో ఇంత మంచి అందం ఇంత మధురమైన కంటస్వరం గల ఆడపిల్లతో మాట్లాడాలంటే, ముమ్మాటికీ ఒంటరి తనమే ఉండాలి రహస్యంగానే ఉండాలి.

అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో అతను రచయిత కూడా! రచయిదంటే అసలైన రచయితా రచయిత కాడు! సినిమాక్కావలసిన కథలు రాసుకోగలిగే రచయిత. రచయిత కాగలిగాడు గాబట్టే మనస్తత్త్వం కొంత తెలుసు. రచన చేస్తాడు గాబట్టే అతన్లో సాఫ్ట్ కార్నర్ ఉంది. హ్యూమన్ ఎలిమెంట్ కూడా (సినిమా మోతాదు లోనే) ఉంది.

''ఎప్పుడు వస్తారు సార్?'' అందామె ఫోన్లోనే.

''రేపు'' అనేశాడు. ''పార్క్‌లో మాటాడు కుందా'' అనాలనుకుని, అనలేక.

ఆమె తన ఇంటి అడ్రసు చెప్పింది.

అతను సినిమా ఇగోయిజంతో 'ఉబ్బి' పోయాడు. సినీ సుపీరియారిటీతో లావెక్కి పోయాడు. అతను సినిమాల్లో ఉన్నవాడు గాబట్టి, సినిమావాళ్ళు మామూలు జనంకంటే లక్ష రెట్లు గొప్పవాళ్ళనే అభిప్రాయం.అతనికీ ఉంది. అయినా







అతనూ మనిషే. మనిషికుండే మామూలు ఆనందాలూ, ఉత్సాహాలూ, ఆడపిల్లల్ని చూసి కరిగిపోవడం అదనికీ ఉన్నాయి. సినిమా ఇచ్చిన ఉన్నత తత్త్వం. మామూలు మనిషిగా అతని కున్న చిన్న మనోవికారాన్ని జయించ లేకపోయింది. అందుకే అతను మామూలు సగటు మనిషిలా, ఆలోచించాడు.

తను ఆమె ఇంటికి వెడతాడు. ఆమె జన్మ చరితార్థం అయిపోయినట్టు ఆనందపడి పోతుంది. ఆమె ఇంటి నంతనీ అలికి ముగ్గులేసి 'ముస్తాబు' చేస్తుంది. ఆ ముస్తాబైన ఇంట్లోకి తనని దేవుళ్ళా ఆమె ఆహ్వానిస్తుంది. తనా ముస్తాబైన ఇంట్లోకి వి. ఐ. పిలా రీవిగా, తర్జాగా వెడతాడు. ఆ ఇంట్లో వాళ్ళంతా తనని 'సన్మానాలతో" ముంచెత్తేస్తారు! తనకే ఎన్నో సన్మానాలు జరిగాయి. అయినా ఈ చిన్న చిరుసన్మానానికి కూడా మురిసి పోదున్నాడు. అందులో అతను అందంగానే ఉంటాడు. బెత్తెడులో తప్పిపోయింది గాని, తను సినీహీరో అయిపోయి ఉండేవాడు. అప్పుడు తను కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వమే కాకుండా హీరోగా కూడా రాణించి పోయుండేవాడు.

ఆ వాళంతా షూటింగ్ చాలా హుషారుగానే చేసేసి సాయంకాలం ఆమె ఇంటికి బయలు దేరాడు.

ఇల్లు సందుల్లో గొందుల్లో ఉంది. అక్కడి వాతావరణం ముప్పైఏళ్ళ స్వదేశీ పరిపాలనలో ఏమీ ఎతగని మరుగుజ్జులా ఉంది. సంతాననిరోధం మందులకీ, పశువులకీ ప్రభుత్వం పెట్టక పోవడం వల్ల అవి నిర్నిరోధంగా, తమ సంతానాన్ని రోడ్లమీదే ఉత్పత్తి చేసేస్తున్నాయి. పెద్ద పెద్ద ప్రాజెక్టులకు డబ్బంతా ఖర్చయిపోదూ ఉండటం వల్ల, అక్కడ కుళ్ళుకాల్వలు కూడా పందుల్లా, పశువుల్లా పెరిగి పోయాయి. వాటిలో దోమలూ, సంతాన నిరోధాన్ని అమలు జరపటం లేదు. జబ్బులు అంతకంటే ఎక్కువగానే ప్రభుత్వం ఆర్డర్ని ధిక్కరించి పారేస్తున్నాయి. మధ్యలో ధర్మాసుపత్రి డాక్టర్లు బలిసిపోయి, అక్కడే రెండేసి అంతస్తుల మేడల్ని కట్టేసు కుంటున్నారు. వాళ్ళని పట్టుకోడానికి వచ్చిన టాక్స్ ఆఫీసర్లు కూడా, సంతాల మీద మేడల్ని కట్టేసుకుంటున్నారు. వీళ్ళందరి దగ్గర్నుంచి లోకల్ రాజకీయ నాయకులు వాళ్ళందరి వోట్లని 'దొంగతనాలు" చేసేస్తున్నారు. ఆనక గెలిచి పాలనా వ్యవస్థలో కీలక స్థానాన్ని సంపాదించేసి, దమ భార్యల పేరన పెద్ద పెద్ద భవంతులు కట్టేసు కుంటున్నారు. ఈ గొడవ తేలీని మానవ పశువుల స్థాయితో రాజీనా బతికేస్తున్నారు. అలాంటి 'పశువుల' పేటలో సుశీల ఉంటుగాంది. బతుకుతూంది.

ఎవరెలా బతికేస్తున్నా" సుశీల మాత్రం, తనని చూడగానే ఎగిరి గంతేస్తుంది. ఇంట్లో వేదీ రెడ్ కార్పెట్ పరుస్తారు. భారత రాష్ట్రపతి ఇచ్చిన బహుమతి అందుకున్న రోజునా అతని కంత ఆనందం లేదు. అది కృత్రిమ మనిషిని అనుభవం. సుశీల ఆహ్వానం సహజ సౌహార్ద వప్పంతో ఉంటుంది. ఆ చిరునవ్వులో పన్నీటి జల్లు

# ఎందుకో మరి?

## వెలుర్తి మాణిక్యరావు

పల్లవాలను చూచి కోకిల
తల్లడిల్లి తరలి వచ్చి
పాటలెన్నో పాడుతుంది
పలుకులెన్నో పలుకుతుంది

ఆకుముదిరిన పిదపగాని
ఆకురాలిన నాడు గాని
కోకిలుండదు
కూతలుండవు
మందుకైనా కానరావు
ఎందుకోమరి ఎగిరిరావు.

ఉంటుంది. బహుమతులిచ్చే వారు మాత్రం పోటో తీయించుకునే సెకన్లో మాత్రం నవ్వుపోటో పెడతారని అతనికి తెలుసు.

ఇల్లు కనుక్కొని వెళ్ళాడు.

అతను ఊహించినట్టు సుశీల, ఇల్లుని అలంకరించలేదు. పైన పెంకుల గది, కింద చెమ్మబారే నేల, ఇంటో, ఎక్కడ బడితే అక్కడ మాసిన, మాసికల గుడ్డలు. పిల్లలు బట్టల్లేకుండా పరుగెత్తుతున్నారు. ఇంట్లో నుంచి సువాసనలు రావటం లేదు. మామూలు సగటు మనుషుల వాసనే వేస్తుంది. ముందు కళ ఆ వాతావరణం చూసి అసహ్యించుకుని, క్షణం తర్వాత మరచిపోయాడు. రేడన్ (ట్రైడ్ టు ఫర్‌గెట్ ది డర్టీ ఎట్మాస్ఫియర్).

సుశీల వచ్చింది. వస్తూనే చిరునవ్వు నవ్వలేదు. వచ్చారా సార్ అని సిగ్గుతో పడిపోలేదు. పెద్ద మనిషి వచ్చాడని తడబడి పోలేదు. ఆనంద పడి పోనూలేదు కనీసం నమస్కారమన్నా చెయ్యలేదు. చెమ్మాడు కాఫీ పొడికి అప్పుకొచ్చిన పక్కింటి పుల్లమ్మ"ని చూసినట్టు చూసింది.

నాపేరు సుందర్రావండి. సుశీల మీరే కదూ?" అన్నాడు పొడిగ .

ఆమె తలూపింది. మూడు కాళ్ళు మాత్రమే మూలుగుతూ ఉన్న కుర్చీ దులిపి కూచోండి" అంది. సార్ అనకుండా.

ఆమె మాట్లాడలేదు. అతను చూరులో ఎన్ని వాసాలు ఉన్నాయో చూస్తున్నాడు. ఎన్ని సాలె పట్లు ఉన్నాయో లెక్కపెడుతున్నాడు.

కాఫీ తీసుకుంటారా?"

వద్దండీ"

ఆమె ఆ ప్రయత్నం ఇక చెయ్యలేదు. ఇంతలో పిల్లలు లోపల్నుంచి బిలబిల మంటూ వచ్చి అతన్ని చూసి బయటికి పోయారు. ఒక హిప్పీ లాంటి ఇరవైఏళ్ళ కుర్రాడు చేతిలో విప్పులువేసి బట్టలు ఇస్త్రీ చేసుకుని, విజిలేసుకుంటూ వాటిని ధరించి వెళ్ళిపోయాడు. సుందర్రావు చిత్రంగా చూస్తున్నాడు. తను స్టూడియో సెట్లోకి అడుగు పెడితే నటీనటులు దగ్గర్నుంచి అంతాలేచి నమస్కారాలు చేస్తారు. కాని ఇక్కడ ఇదేమిటి? సాక్షాత్తూ భగవంతుడే వచ్చినా, వీళ్ళిలానే ప్రవర్తిస్తారా?

వీళ్ళు మా పిల్లలు" అంది సుశీల.

సుందర్రావు ఆమె వేపు చిత్రంగ చూశాడు.

అంటే... మీ బిడ్డలా?"

ఆమె తలూపింది. మా శ్రీవారి మొదటి భార్య పిల్లలు" అంది.

మ...మ్మరి మీ పిల్లలు?"

లేరు పుట్టలేదు. అంది ఈ మాటలు అంటున్నంత సేపూ ఆమె సీరియస్‌గానే ఉంది. హాస్యంతో మాట్లాడే సుశీలలా లేదు. సుందర్రావులోని రచయిత ఈ వింత ప్రవర్తనని కొంత వరకూ ఊహించుకో గలిగాడు. రండి మా వారితో పరిచయం చేస్తాను" అని ముందు నడిచింది. మనసులోనే నిట్టూర్పు విడిచి, సుందర్రావు ఆమె వెనక వెళ్ళాడు.

కుక్కి మంచంలో ఒక ఏభైఏళ్ళ ముసలాయన ఈవాళో రేపో వెళ్ళిపోతా" నన్నట్టు పడుకుని ఉన్నాడు. ఆయనే తన భర్తని సుశీల పరిచయం చేసింది. సుందర్రావు తప్పదన్నట్టు గాకుండా మామూలుగానే నమస్కారం చేశాడు. కుక్కి మంచం భర్త ఎడం చెయ్యి పైకెత్తి నమస్కారం లాంటిది పారేశాడు. సుందర్రావు కస్సు దెబ్బ తిన్నాడు. ఇలా ఇళ్ళకి వచ్చే మగ జనాభా చాలా ఉండిఉండాలి (సుశీల కోసం) అతని ఎడం చెయ్యి ఎత్తి (వరద హస్తంతో) అభివాదన చేసే తీరులోనే నిరాశ, కోపం, ఆక్రోశం ఉన్నట్టు గ్రహించాడు సుందర్రావు. సుశీల కేరక్టర్ మీద అతనికి నమ్మకం లేనట్టు ఉంది. సుందర్రావు కూడా సుశీల ప్రవర్తన" మీద మరింత దురభిప్రాయం హెచ్చయిపోయింది., ఇక తను ఒక మాటతో ఆమెను తనున్న హోటల్‌కి రప్పించు కోవచ్చు. షూటింగ్ ఆ ఊళ్ళో జరిగినన్ని రోజులు ఆమెను తన ఇష్టం వచ్చినట్టు ఉపయోగించుకో"వచ్చు. సుశీల వేపు అర్థం చేసుకున్నట్టు, భావయుక్తంగా చూసి చిరునవ్వు మనసులోనే నవ్వుకున్నాడు. ఆప్టరాల్ వర్కింగ్ గర్ల్ క్షణంలో ఒప్పేసు కుంటుంది.

మంచం భర్త మరేం మాట్లాడలేదు. సుందర్రావు వెళ్ళిపోతానన్నాడు. అతనితో కాదు: సుశీలతో వెళ్ళే ముందు ఆమెతో మెల్లగా అన్నాడు, రేపు సాయంకాలం పార్క్‌లో కలుసుకుందాం.

ఆమె మాట్లాడలేదు.

అతను కర్లో హోటల్‌కి వెళ్ళిపోయాడు ఆమె గురించే ఆలోచిస్తూ.

ఆమె భర్త రోగిష్టి. పక్షవాతం గాడు. వయస్సు

చూసిన వాడు. రెండో భార్య. అతని వల్ల ఆమె 'సుఖించటం' లేదు. ఎదిగిన (మొదటి భార్య) పిల్లలున్నారు. ఆమె మీద విస్వాసాన్ని లేదీసే ఇంద్రియాలున్నాయి. ఏ బాధనైనా భరించవచ్చు కాని, ఇంద్రియాల బాధని భరించడం కష్టం. కాస్త తను ముందుకు జరిగితే ఆమె పడిపోవచ్చు'. (పడిపోయాక ఆమె ఏమవుతుంది! అని, అతని సినిమా తత్వం లోతుగా ఆలోచించ లేదు. సినిమాల్లో అతను అలా చాలా మందిని అంటే ఆడపిల్లల్ని సులభంగా 'పడేశాడు'. ఆటే తత్వానికి అలవాటు పడిపోయిన అతన్లోని సినిమావ్యక్తి స్త్రీల పాతివ్రత్యం గురించి, అంతకు మించి ఆలోచించ లేకపోయింది. అందువల్ల స్త్రీల గురించి అలాంటి భావాల్ని, అతను పెంచుకోవడంలో అతని భావాల, అనుభవాల దృష్ట్యా తప్పు లేదేమో. ) అతను ఇంకా ముందుకు పోయి ఆమెకూ, ఆమె భర్తగారి మొదటి భార్య కొడుక్కీ, సంబంధం ఉండి ఉంటుందనే నిర్ణయానికొచ్చాడా వచ్చేశాడు. అలాంటి స్త్రీ తనకి పడి పోవడంలో తప్పులేదు.' అనికూడా అనుకున్నాడు మనసులోనే. అఫ్టరాల్ స్కిన్ టు స్కిన్ నో సిన్' అని అతని సినిమా తత్వం చెప్తోంది. అతన్లో ఉన్న సినీ రచయిత అప్పారావు సుందర్రావే అలాంటి భావం' అని అన్నా అతను వినిపించుకునే స్థితిలో లేడు. కారణం అతను బేసికల్గా సంపూర్ణ రచయిత కాడు. అవసరం కోసం, డబ్బు కోసం (సినీ) రచయితగా రూపొందాడు. దేర్ ఫోర్ అతన్లో సంపూర్ణమైన నిజమైన సెంటిమెంట్స్ లేవు.

ఆ మర్నాడు ఆమె, అతనూ పార్కులో కలుసుకున్నారు. కలుసుకోగానే అతను ఆమె మీద పడిపోలేదు. ఎంత సినిమావాడైనా, అసలు రచయిత రాసిన ప్రేమ డిగ్నిటీ అతన్లో అంతరాంతరాళాల్లో జీర్ణించుకుని ఉంది. కాబట్టి సింథసిస్' ఎంటే సింథసిస్' థీసిస్' ప్రకారమే డైలాగ్స్ మొదలు పెట్టాడు.

మీ శ్రీవారు జబ్బు మనిషి కదా. . .' సింథసిస్ మొదలెట్టాడు.

పక్షవాతంకూడా' అందామె.

అతను మరింత బాధ పడిపోయాడు. ప్చ్! ప్చ్! ఐయామ్ సారీ. అలాంటి మనిషితో మీరెలా కాపురం చేస్తున్నారండీ!'' అన్నాడు సింథటికల్ సింపతీజమ్. (సంకలనవాదం ( లోనే మాటాడుతూ.

ఆమె తలొంచుకుంది. అతను కాస్త మనసులోనే ముందుకి జరిగాడు. మెల్లగ అన్నాడు:

అతనితో మీరేం సుఖించగలరండీ!. . . నా. సుఖించలేరు' అన్నాడు ఏంటీ సింథటికల్ హిపోక్రసీని బహిర్గతం చేస్తూ.

ఆమె చిరునవ్వు నవ్వింది. మరేం చెయ్యగలను!'' అంది.

వై డోన్ట్ యు స్వింగ్ యువర్‌సెల్ఫ్!'' హా''?

నా హోటల్‌రూమ్‌కి వెళదాం'' అని సుందర్రావ్ ఆమె లోకి అదోలా చూశాడు ఫైనల్‌గా సింథసిస్‌ని బహిర్గతం చేస్తూ. ఆమెకు అర్థమయింది. ఈ సింథసిస్ ఏంటో, ఎలాంటిదో. ఆమెకూడా అతని లోకి అదోలా చూసి సారీ' అని తల దించుకుంది.

వై సారీ, డియర్?''

నాకు పెళ్ళయిందండీ'

కాని, అందులో మీకు సంసారసుఖం లేదండీ', అది మీరు రిస్తారా?'' అందామె సీరియస్‌గా.

మీకు ఇష్టమైతేనే సుమండీ.'' అని అసగరిగాడు చివరికి.

మరిక నేను వెళ్ళిరానా?'' అని లేవబోయింది సుశీల అతన్ని పూర్తిగా చదివేసి.

అతను చప్పున ఆమె చెయ్యి పట్టుకున్నాడు. ఆమె ఆ చేతి వేపు, మరీ సీరియస్‌గా చూసింది. సుందర్రావు భయపడిపోయి' పట్టు వదిలేశాడు.

ఇది సినిమా కథ అయి ఉంటే ఆమె ఒప్పేసుకునే ఉండేది. లేదా ఏలో రీల్లో ఒప్పుకుని ఉండేది. ఒప్పుకోకపోతే, సినిమా కథకి సృష్టికర్తగా, రచయితగా డైరెక్టర్‌గా ఒప్పించేసి ఉండేవాడు. తరవాత ఆమెకు నెల తప్పి, పిల్లాడు పుడితేఅ అక్రమ సంబంధపు సుపుత్రుడితో అష్ట కష్టాలూ పడిపడి, చివర్రీల్లో చెడగొట్టిన హీరోని కలుసుకుని ఉండేది. తరవాత శుభం. జనగణమనగీతం. సెకండ్ షో మళ్ళీ అవే సంఘటనలు, అవే సీన్లు. అలానే అక్రమ సంబంధం. మళ్ళీ పిల్ల వెధవ పుట్టుట, మళ్ళీ అష్ట కష్టాలుపడుట మళ్ళీ హీరోలాంటి విలన్ని కలుసుకోవటం, మళ్ళీ చివర్రీల్లో శుభం జరుగుట. మళ్ళీ జనగణమన పాడుట. కాని, ఇది జీవితం. ఒకసారి జరిగిన తప్పు రెండోసారి జీవితపుటాటలో జరగదు, జరగబోదు అన్లెస్ షిడికప్స్ ప్రొస్టిట్యూట్, అనగా ఆమె వేశ్యగా మారితే తప్ప.

అయితే మీరు నా రూమ్‌కి రారంటారు''.

ఆమె సుందర్రావు వేపు అదోలా చూసి సారీ అని వెళ్ళిపోయింది. అప్పుడు చూశాడు ఆమె నడకని. ఆమె హంసగమన కాదు. కుంటుతోంది. బహుశా చాలా సేపు కూచుని ఉండటం వల్ల, ఆమె కాలు తిమ్మెర ఎక్కిందేమోనని. ఆమె వెనక పడి ఆమెను కలుసుకున్నాడు.

కలు తిమ్మెరెక్కిందాండీ!'' అన్నాడు, ఆమె కాలు తిమ్మెర ప్రస్తావనతో నన్నాలొంబరుచుకోవ అని.

ఆమె అందుకు క్షణాలు ఆగి తిమ్మెర కాదు. వ్యా కలు అంతే'' అంది.




ఏజెన్సీ సేల్స్ ఆఫీసు : మెస్సర్స్. మంఘూరామ్ అండ్ సన్స్, పట్నీ అండ్ కో. కాంపౌండు, 87, సరోజినీదేవి రోడ్డు, సికింద్రాబాద్—500 003. ఫోన్ : 72795

అంటే. . . కుంటిదానివా?'' అన్నాడు ఆశ్చర్యంతో అసహ్యాన్ని కొద్దిగా మిక్స్ చేస్తూ.

ఆమె తలూపింది. చిన్నతనంలో పోలియో వచ్చింది అంది.

అతను ఆమె కాలువేపొకసారి ముఖంలోకి మరోసారీ చూశాడు. మళ్ళీ కాళ్ళల్లోకి ఆమె కంట వేపు చూసి అయ్యో పాపం అన్నాడు.

ఆమె నవ్వలేదు. నిట్టూర్పు విడిచింది. 'అందుకే నా జీవితం ఇలా అయిందండి అంది.

"అంటే?

"మేము చాలా పేదవాళ్ళం. పైగా నాకే వ్యాధి వచ్చింది. అందువల్ల నా పెళ్ళి మా వాళ్ళకి పెద్ద ప్రాబ్లెమ్ అయిపోయింది. చివరికి ఎలాగోలా వదిలించుకునేందుకు ఈ రెండో పెళ్ళి చేసేశారు. అదీ జబ్బు మనిషితో.

ఆమె మాటల్లో బాధ కానీ, విచారం కానీ నిరాశ కానీ, నిస్పృహ కానీ లేదు. కాని ఇవన్నీ ఉండి ఉంటాయని అతను అనుకుని, మరీ పెద్ద నిశ్చయానికి వచ్చేశాడు.

ఇక్కడ షూటింగ్ ఇంకా పది రోజులు ఉంది. 'ఈలోగా ఆమెను పట్టలేకపోతానా? అనుకున్నాడు. ఇక ఆ రోజు ఆమెను ఏం అనకుండా వదిలేసి, తరవాత రెండ్రోజులూ ఆమెను పార్కులోనే కలుసుకో మొదలు పెట్టాడు. ఈ కలుసుకోవడం వల్ల, అతని అనుమానం మరింత దృఢ పడింది. ఆమె మనసులో ఏదో భావం తన మీద కొద్దిగా నన్నా లేకపోతే ఇలా రోజూ పార్కులో కలుసుకునేందుకు వస్తుందా అని అనుకున్నాడు.

ఒక రోజున ఆమె పక్కనే కూచుని ఆమెను దగ్గరికి తీసుకున్నాడు. ఆమె మాట్లాడలేదు. ఆ మౌనాన్ని ఆధారంగా తీసుకుని, అదను ధైర్యం చేసి ఆమెను మరింత గట్టిగా కావలించుకున్నాడు. ఆమె అతన్ని అతి మృదువుగా విదిలించుకుంది. అతను ఆమె వేపు చూసేసరికి, ఆమె కళ్ళనించి కన్నీళ్ళు కారుతున్నాయి.

"సుశీ. అన్నాడు ఆశ్చర్యాన్ని 'అభినయిస్తూ.

ఆమె ఏడ్చేసింది. 'మీరు నా కెందుకు పరిచయమయ్యారండీ? నిలదొక్కుకోలేక పోతున్నాను. కాని, నాకు పెళ్ళయిందండి. ఆయన అవిటివారే కావచ్చు. పెళ్ళయిన దగ్గరనించి, నాకు సంసారసుఖం లేకపోవచ్చు. కాని, నేను దారి తప్ప లేనండి. మనసులో మీరు కొంతవరకూ చోటు చేసుకున్నారు. ఇది మానసిక వ్యభిచారమే కావచ్చు. ప్లీజ మీరు వెళ్ళిపొండి. ఉంటే నిలదొక్కుకోలేను. ఒకసారి 'పడిపోతే నాకు ఆత్మహత్య తప్ప గత్యంతరం లేదు.

"సుశీలా. . . పడిపోతే ఆత్మహత్యేనా పరిష్కారం? నో.నో. ఇది ప్రకృతి దాన్నిక ధిక్కరించడం అన్యాయం. అయినా స్త్రీ పురుషులకు సమాన హక్కు లంటున్న ఈ రోజుల్లో నేనా, నువ్విలా మాట్లాడేది?

ఆమె వేదాంత ధోరణిలో చిరునవ్వు నవ్వింది. అది మీ సినిమా జనం నీతి కావచ్చు. కాని మామూలు 'మనిషి నీతికాదు. దురదృష్టవశాత్తో, అదృష్టవశాత్తో నేను మామూలు మనిషి నండి అని లేచి కుంటుకుంటూ పోయింది.

సుందర్రావు అలానే ఆలోచిస్తూ కూచుండిపోయాడు. ఈమె సినిమా పాత్రల డైలాగులు మాట్లాడుతూందా? నిజంగానే అలా అందా తేల్చుకోలేకపోయాడు. అవిటివాళ్ళ మనసులూ,అవిటిగానే ఉంటాయని అతనిలోని అర్ధ (సినీ) రచయిత నేర్పించేసిన (జీవిత నగసత్యం). 'వాడిని ఈ అవిటి పిల్ల దెబ్బ కొట్టింది.

అతను చిత్రించిన చాలా చిత్రాలక్కి ఇలాంటి సినీ కేరక్టర్స్‌ని మలిచాడు. ఇలాంటి సినీ పాత్రల్ని చాలా వాటిని సృష్టించాడు. ఈ వాళ నిజ జీవితంలో అచ్చు అలాంటి పాత్రే ఎదురై, ఇలా ఎదురు తిరుగుతుందేమిటి?'రచయితలు, సామాజిక స్పృహ అంటారు ఇవే కామోసు. ఇలాంటి పాత్రల గురించే లాగుంది ఇంకా నయం లాగి లెంపకాయ కొట్టలేదు.

నిట్టూర్పు విడిచాడు. లేచాడు. ఆమె గురించి ఆలోచించడం మంచిది కాదనుకున్నాడు. ఆమెను తన రూమ్‌కి రప్పించుకుని ఏదో చేసేద్దామనుకున్న భావానికి'ఇన్‌టు మార్కు పెట్టేశాడు.తన చిత్రంలో నటిస్తున్న నటి, దని వెనక తెగ తిరుగుతూంది. ఆమెతో తృప్తి పడదామనుకున్నాడు. . . వెంటనే గుండె గతుక్కుమనిపించింది.

తన చిత్రాల్లో, ఎంతో పతివ్రతల్లా నటించిన ఎందర్ని తను 'చూడలేదు? కెమెరా ముందు తెగ పవిత్రంగా నటించేసి, రాత్రిళ్ళు తన గదిలోకి వచ్చేసి,తెల్లార్లూ తన బెడ్ మీదదొర్లలేదూ వాళ్ళు? వాళ్ళకంటే ఈ సుశీల ఎందుకు, ఎలా భిన్నమయిపోయింది? అని మెదడు కరిగిపోయేట్టు ఆలోచించేశాడు. అర్ధమూ కాలేదు, పరిష్కారమూ దొరకలేదు.

తన 'బాధని డైలాగ్ రైటర్‌తో చెప్పేసుకున్నాడు. ఆయన చిరునవ్వు నవ్వి అతని భుజం తట్టి: అందుకే ఏర్‌కండిషన్‌డ్ గదుల్లో ఆలోచిస్తూ పాత్రల్ని దిద్దొద్దని మీకు ఎన్నో సార్లు చెప్పాను. ప్రజల్లోకి వచ్చి పరిశీలించండి. ఇక్కడ జీవితాలు కనిపిస్తాయి. ఏర్‌కండిషన్డ్ గదుల్లో కృత్రిమ పాత్రల మాత్రమే పుడతాయండి. అదీకాక, మీరు బేసికల్‌గా రచయిత కారు. (సినిమా) కథలు రాయడం మానెయ్యండి. జీవితపు లోతుల్ని చూడండి అప్పుడు మీకు సుశీల్లాంటి, 'అవిటి క్యారక్టర్స్ కోకొల్లలుగా కనిపిస్తాయండి అని మరోసారి భుజం తట్టి వెళ్ళిపోయాడు.

తర్వాత వాళ్ళు ఉన్నన్ని దినాలూ సుశీల సుందర్రావుకి ఫోన్ చేస్తూనే ఉంది. కానీ పార్కులకీ, సినిమాలకీ రావడాని ఒప్పుకోవటం లేదు.

"కోపమా సుశీ? అన్నాడు.

"నో సార్. ఐ లవ్ యూ. ఐ లవ్ యూ ఫ్రమ్ ది కోర్ ఆఫ్ మై హార్ట్. ఐ ఎడోర్ యూ ఏజ ఎ డైరెక్టర్. మా జీవితాల్లో లేని, లోపించిన వాటిని 'చూపించే' దర్శకుడుగా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను.

"కాని, ఎలా ప్రేమించటం లేదు?"

"మీకు తెలుసనుకుంటాను" అంది.

అవాళ చివరి రోజు షూటింగ్ పూర్తయింది. ఉదయమే యూనిట్ అంతా తిరిగి వెళ్ళిపోవాలి.

**స్థలాభావంవల్ల సంవత్సర ఫలాలు ఈవారం ప్రచురించలేకపోతున్నాం. పై వారం ప్రచురించబడతాయి.**

రచయితా, కెమెరామాన్ డైరెక్టర్ సుందర్రావు గదిలో కూచున్నారు. సుందర్రావ్ బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్నాడు. ఫోన్ మోగింది. కెమెరామాన్ రిసీవర్ ఎత్తాడు. అవతల నించి ఎవరు మాటాడుతున్నారో. తెలీదు కాని, కెమెరామాన్ ఫోన్ మౌత్‌పీస్ మూసి, కనుబొమలు ఎగరేసి హుషారుగా విజిలేశాడు. విజిల్ విని రచయిత అటు చూశాడు. కెమేరామాన్ రచయిత వేపు చూస్తూ

"ఈ ఊళ్ళో మన డైరెక్టరుగారు టెంపరరీగా ఉంచుకున్న 'లవర్'" అన్నాడు.

రచయిత చిరునవ్వు నవ్వాడు. కెమెరామేన్ సుశీలను 'లవర్' అన్నందుకు కాదు—వీళ్ళంతా ఆడపిల్లల్ని ఎందుకింత నీచంగా చూస్తున్నారు బాధ, జాలితో. అతని నవ్వులోని గూడార్థం అర్థం కాని కెమేరామేన్, అందాక సుశీలతో సరసాలాడాడు — చాలా ఉత్సాహంగా. రచయితకు ఒళ్ళు మండిపోతూంది. గభాలున లేచి కెమెరామాన్ చేతిలోంచి ఫోన్ రిసీవర్ తీసుకున్నాడు.

"మేడమ్, సుందర్రావుగారు బాత్‌రూమ్‌లో ఉన్నారు. అన్యథా భావించకుండా క్షణం ఆగి మళ్ళీ ఫోన్ చెయ్యగలరా" అన్నాడు పొలైట్‌గా.

ఆమె 'అలాగే' అని, అర క్షణం ఆగి "మీరెవరు, సార్" అంది.

రచయిత క్షణం ఆలోచించాడు. చివరికి "నేను పిక్చర్‌కి రచయిత నండి" అన్నాడు.

"శ్రీనివాసరావుగారా?" అంది.

"అవునండి."

"నమస్కారం, సార్" అందామె కంగారుగా "మీ. . .మీ కథలు నేను చాలా చదివానండి."

"అలాగా. చాలా సంతోషమండి. . . సరి నేనుంటాను. క్షణం ఆగాక ఫోన్ చెయ్యండి. లేదా. . .ఆయన చేతే ఫోన్ చేయిస్తాను. ఏమన్నా అర్జంట్ పనా?"

"అబ్బే, ఏం లేదండి. ఊరికే చేశాను" అంది.

"గుడ్‌నైట్, మేడమ్" అని ఫోన్ పెట్టేశాడు.

మరో నాలుగు నిమిషాల తరవాత డైరెక్టర్ బాత్‌రూమ్ నించి వచ్చాడు.

"మీ లవర్‌గారు ఫోన్ చేశారు, సార్" అన్నాడు కెమెరా మాన్.

"లవరా? ఎవరు?" అన్నాడు డైరెక్టర్.

రచయిత కష్ట బాధ పడ్డాడు. "సుశీలండి" అన్నాడు.

డైరెక్టర్ వెంటనే ఫోన్ చెయ్యలేదు. ఐదు నిమిషా లాగి చేశాడు. ఈ అయిదు నిమిషాల్లో ఆయన చాలా చాలా ఆలోచించి ఉంటాడని రచయిత శ్రీనివాసరావు గ్రహించేశాడు. ఫోన్లో అవతలి మనిషి

ఏం మాట్లాడుతుందో వినపట్టం లేదు శ్రీనివాసరావుకి. కాని ఇవతల నించి సుందర్రావు మాటలు మాత్రం స్పష్టంగా వినిపిస్తున్నాయి. అలా వినటం సంస్కారం కాదని రచయితకు తెలిసినా, అతని చెవులకా సంస్కారం అర్థం కాలేదు. చెవుల్ని ఇదుపులో పెట్టుకోలేక, "నన్ను బయటికి కాస్సేపు వెళ్ళమంటారా?" అన్నాడు.

డైరెక్టర్ ఫోన్ మవుత్‌పీస్ మూసి "అవసరం లేదు, సార్. ఉండండి" అన్నాడు.

"మీ లేదో మాట్లాడుతున్నారు కదా."

"ఏం లేదు. ట్రాష్. మామూలు ఆడదాంతో మాట్లాడేప్పుడు ఏం రహస్యా లుంటాయి—సెక్స్ తప్ప" అన్నాడు డైరెక్టర్ చాలా అసహ్యంగా.

రచయిత మనసు బాధ పడింది. మామూలు ఆడపిల్లలు అంత త్వరగా 'లొంగి'పోతారనా డైరెక్టర్ భావం?

"మీరూ వినండి, సార్. ఈ ఆడాళ్ళు సినిమా వాళ్ళంటే ఎలా పడిపోతారో!' ముందు బెట్టు చేసింది. ఇప్పుడు వస్తానంటూంది. . . హలో, సుశీ...ఆ ఆ వింటున్నా, చెప్పు."ఏకవచన సంబోధనలోకి దిగిపోయాడు.

అవతల నించి సుశీల ఏం మాటాడిందో తెలీదు కాని, డైరెక్టర్ ఆశ్చర్యంగా అడుగుతున్నాడు:"ఏమిటి —మాతో నువ్వు వచ్చేస్తావా?... అక్కడ ఏదన్నా నీకు ఉద్యోగం చూడాలా?. . . నీకు సినిమాల్లో సరిపోయే ఉద్యోగాలు ఏముంటాయి?" అని మవుత్‌పీస్ మూసి రచయిత వేపు చూసి వినండి దీని ప్లాను. ఉద్యోగానికి వచ్చేస్తుందట. నిజానికి ఉద్యోగం కాదు దానికి కావలిసింది సినిమాల్లో నటించాలని తపన. కుంటి ముండ. దీనికే వడూ సినిమా ఛాన్స్ ఇస్తాడు?" అన్నాడు.

ఆమెకు మీరే ఆశ చూపించారుగా? ఐ మీన్ వాళ్ళింటికి వెళ్ళడం, పార్కుల్లో కలుసుకోవడం వగైరా. . ." అన్నాడు శ్రీనివాసరావు.

ఆ గొడవ వేరు సార్. ఏదో ఒకటి రెండు సార్లు ఉపయోగించుకోవాలనుకున్నాను" అప్పుడు బెట్టు చూపించింది. . . హలో. వింటున్నా సుశీ . . సారీ సుశీ. అక్కడ ఉద్యోగాలు దొరకవు' అని ఫోన్ పెట్టేశాడు.

రచయిత నిట్టూర్పు విడిచాడు. ఇక వెళ్ళొస్తానని లేచాడు.

కూచోండి. కొంప దీసి ఇదికాని ఇప్పుడిక్కడికి వచ్చేస్తుందేమో. మీ రుంటే అది క్షణ ముండి వెళ్ళిపోతుంది' అన్నాడు సుందర్రావు.

శ్రీనివాసరావు కాస్సేపు కూచున్నాడు. మరి కొంత సేపు వెయిట్ చేశాడు. కాని ఆమె రానూ లేదు. తిరిగి ఫోనూ చెయ్యలేదు. అర్ధరాత్రి వరకూ గప్ కొట్టి, శ్రీనివాసరావు తన రూమ్‌కి వెళ్ళిపోయాడు.

పొద్దుట ఎక్స్‌ప్రెస్‌లో సుందర్రావు, ఇంక మిగతా యూనిట్ వెళ్ళిపోయింది. శ్రీనివాసరావు ఏదోపనిఉండి ఉండిపోయాడు.సాయంకాలంమెయిల్లో అతను టిక్కెట్ బుక్ చేయించుకున్నాడు.

పొద్దుటే ఊళ్ళోకి బయలుదేరుతూ ఉండగా తలుపు ఎవరో తట్టారు.

కమిన్" అన్నాడు శ్రీనివాసరావు.

ఒక అందమైన అమ్మాయి వచ్చింది. వస్తూ నమస్కారం చేయకుండా డైరెక్టర్‌గారు వెళ్ళిపోయారాండి?" అంది.

ఆ" అని శ్రీనివాసరావు ఆమె వేపు చూశాడు. ఆమె సుశీల అయి ఉంటుందని అత నెందుకో ఎలానో ఊహించేశాడు.

మీ పేరు సుశీలగారా?" అన్నాడు.

ఆమె తలూపింది.

నా పేరు. . ." అని అంటూ ఉండగానే శ్రీనివాసరావుగారు' అని పూర్తి చేసి నమస్కారం చేసింది.

కూచోండి" అన్నాడు శ్రీని. ఆమె కొద్దిగా కుంటుకుంటూ వచ్చి కూచుంది. ఆమె ఏం మాట్లాడలేదు. చాలా సేపు. ఆమె వేపు శ్రీని చూశాడు. ఆమె తల చెదిరి ఉంది. కట్టుకున్న చీర నలిగి ఉంది. అక్కడక్కడ చిరిగిపోయికూడా ఉంది. ఆమె ఒంటిమీద గోళ్ళగీట్లు ఉన్నాయి.

నాతో పనుందాండీ" అన్నాడు శ్రీని.

'లేదు అన్నట్టు ముందు తల అడ్డంగా తిప్పి ఉందన్నట్టు ముఖద్యుతుల్లో భావాన్ని స్పష్టపరిచింది.

శ్రీనివాసరావు ఆమె ఎదుటి కుర్చీలో కూచున్నాడు. క్షణం ఆమెనే పట్టి పట్టి చూశాడు. "చెప్పండి. నాకు చేతనైతే తప్పక సాయం చేస్తాను అన్నాడు.

ఆమె కళ్ళనించి ఝల్లున కన్నీళ్ళు రాలాయి. శ్రీని ఆశ్చర్యపోలేదు. ఉద్రేకపడనూ లేదు. ఒక నిట్టూర్పు మెల్లగా విడిచి "ఎందుకమ్మా ఏడుపు? విషయం చెపితే నాకు చేతనైతే తప్పక సహాయం చేస్తానన్నాడు.

ఆమె ఇంకా ఏడ్చేసింది. "నేను. . . నేను మీతో వచ్చేస్తాను. నా కక్కడన్నా ఏదన్నా ఉద్యోగం... అంది మెల్లగా ఏడుపుని దిగమింగుకుంటూ.

'తప్పక ప్రయత్నం చేస్తాను. కాని ఒక విషయం దాచకుండా చెప్పగలరా?. . . అసలు మీ రిక్కడ ఉద్యోగం ఎందుకు విడిచి పెట్టేయా లనుకున్నారు? సినిమాల్లో నటించాలని ఉందా?

ఆమె చటుక్కున తలెత్తి చూసి తలొంచుకుంది. 'లేదు.

"'మరి?

ఆమె ముఖాన్ని చేతుల్లో కప్పుకుని ఏడిచ్చింది. శ్రీనికి ఆమెను ఎలా ఓదార్చాలో బోధ పడలేదు. క్షణం అతనూ మవునంగానే ఆమె వేపు చూస్తూ ఊరుకున్నాడు. చివరికి ఆమె మెల్లగా అంది: "ఇక్కడ నేను బ్రతకలేనండి.

"'అదేం? ఉద్యోగం ఉంది. పెళ్ళయింది. చక్కటి కుటుంబం ఉంది. . . అంటున్న శ్రీని మాటలని ఆమె సగంలోనే అడ్డి అదోలా చిరునవ్వు నవ్వి "చక్కటి కుటుంబం. అంది మరేం చేర్చకుండా.

" అదేమిటమ్మా అంత నిరాశగా అంటున్నావ్?

"'కుటుంబం ఉందండి. కాని అందులో చక్కదనం లేదు.

"'అంటే మీ ఆయన జబ్బు మనిషనా?

ఆమె తల అడ్డంగా తిప్పింది 'కాదండి. ఆయన మొదటి భార్య కొడుకు. . . నాకూ వరసకి కొడుకేగా? అతను నా మీద ఎన్ని అభాండాలు వేయాలో అన్ని వేస్తున్నాడు.నాకూ డైరెక్టర్ గారికి సంబంధం ఉందని నాలుగు దినాల నుంచీ తిడుతున్నాడు. మొన్న లెంపకాయలుకూడా కొట్టాడు.

'కొట్టాడా ?

" అక్కడితో ఆగిపోతే బాగుండేది. కాని నిన్న రాత్రి లీవ్ పెట్టి ఇంటికి వెళ్ళాను. అతను అర్ధరాత్రి నన్ను. . . చెప్పలేక ఏడ్చేసింది.

శ్రీనివాసరావు ఆమె వేపే చూస్తున్నాడు. ఆమె ముఖంలో ఎలాంటి 'జాణతనం కనిపించ లేదు. సులభంగా లొంగిపోయే మనిషి కాదని ఆమె కళ్ళు చెప్తున్నాయి. సూదిగా ఉన్న ముక్కులో ఆమె సౌశీల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తూంది. మనిషిలో ఎక్కడా జారుడు తత్వం లేదనిపిస్తూంది.

"బలవంతం చెయ్యబోయాడా? అన్నాడు శ్రీని మెల్లగా.

ఆమె ఏడుపు మరింత హెచ్చయిపోయింది. రెండు మూడు నిమిషాల తరవాత ఏడుస్తూనే అంది: 'చెయ్యబోవడం కాదండి చేసేశాడు.

"ఏమిటీ. పిడుగు పడిందో లేదో కానీ, శ్రీని హృదయంలో సెంటిమెంటల్ పిడుగులు 'వర్షిం చాయి, 'రేప్ చేసేశాడా? పిన్నిని. అని పొడిగా అనగలిగాడు.

ఆమె తల ఊపింది.

శ్రీనివాసరావు కుర్చీలోంచి లేచాడు. క్షణం ఆలోచనలతో ఇటూ అటూ తిరిగాడు.

"మీకో ఉద్యోగం ఇవ్వగలను చేస్తారా?

ఆశగా ఆమె తలెత్తి చూసింది.

"నీ కెలాంటి లోటూ ఉండదు.నాకు పెళ్ళయింది. భార్య ఇద్దరు పిల్ల లున్నారు. మీరు మా ఇంట్లోనే పని చెయ్యాలి.

"ఏ పని ఇచ్చినా చేస్తానండి.

"నా కథలూ స్క్రిప్ట్‌లూ ఫెయిర్ తీస్తూ ఉండాలి. అంతే.

"తప్పకుండా చేస్తానండి .

"నీకు నెలకి ఎనిమిది వందలు జీతం ప్లస్ మా ఇంట్లోనే భోజనం వగైరా.

"అలాగేనండి. కాని ఒక షరతు. నన్నెప్పుడూ స్టూడియోలకి చిత్రజీవులకీ పరిచయం చెయ్యకూడదు.

"అదే? అన్నాడు శ్రీని.

"నేను చిన్నప్పటినించీ సినిమాలు చూస్తున్నాను. జ్ఞానం వచ్చిన దగ్గర నించీ 'సినిమాల్లోకి చూడ్డం తెలిసింది. అదొట్టి కృత్రిమ జీవితం అని అనుకునేదాన్ని. మీ రంతా ఇక్కడికి వచ్చాక అది నిజమనిపించింది. వచ్చి నిజమనికూడా తేలిపోయింది. అలాంటి కృతకరంగంలో స్నేహాలూ సెంటిమెంటూ ఉండవండీ

'మరి నేనూ సినిమా మనిషినే కదమ్మా అన్నాడు శ్రీని చిరునవ్వుతో.

"కాని మీరు రచయితండీ. అసలైన రచయిత అని చప్పున శ్రీని కాళ్ళకు నమస్కరించింది.

*